స్వార్థపరవర్గాల జేబు సంస్థలుగా తయారైన సహకార సంఘాలు

ప్రజోపయోగం కోసం నిబంధనలు మార్చవలసిన ఆవశ్యకత

గ్రామీణ రైతాంగాన్ని భూస్వామ్యవర్గం నుండి ఋణవిముక్తి చేసి తద్వారా వ్యవసాయోత్పత్తిచేసి స్వతంత్ర ఆర్థిక స్థోమతను కలిగించే దుర్దేశ్యంతో సహకారసంస్థలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ సంస్థలు జిల్లాకేంద్ర సహకారబ్యాంకులకు అనుబంధము చేయబడి జిల్లా బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యములు ఏర్పాటు చేయబడియున్నవి. అయితే, ఆచరణలో అభివృద్ధికి లోదు, అవినీతికి అలవాలమై యున్నవని తెలియజేయుటకు విచారింపవలసి వస్తుంది. ఈ సంస్థల్లో కనీసం, ఒక వాటాకు ఒక ఓటరూ పాయి చొప్పున ఎన్నికపరిక్షిప్తులను ఒకసభ్యునికి నూరువాటాలకంటే మించక, పరిమితిలేని పూచీతో (Unlimited - Liabilities) యీ సంస్థలు పనిచేయుచున్నవి. ఏ గ్రామములోగాని, పదిమంది సభ్యులుగాని అంతకుమించిన వారితోటిగాని, ప్రారంభింపబడే యీ సంస్థలకు, ప్రాంతీయ సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారుగారే, ఆ ప్రాంతీయ జిల్లాకేంద్ర సహకారబ్యాంకు ఆమోదంతో నిజిష్టరుచేయబడి పని చేయవలసి యున్నది. కాని వాటి పని విధానము కేంద్రసహకార బ్యాంకు సూపర్విజను అజమాయిషీ క్రిందవుంటుంది.

ఆచరణలో యీ సంస్థలకు కనీసం నిర్ణీతమైన పాలకవర్గ సభ్యులతో కూడుకొని, పాలకవర్గ సభ్యులలో నామినేటు చేయబడి, ఆ పాలకవర్గములో అధ్యక్షు, కార్యదర్శులు కాక, మరో ముగ్గురు కార్యనిర్వాహకవర్గ సభ్యులతో సంస్థ కార్యక్రమము కొనసాగించబడుతుంది.

అయితే, యీ సంస్థల కార్యక్రమము కొనసాగించే టప్పుడు యీ క్రింది పద్ధతులకులోబడి, తన వ్యాపారాభివృద్ధిని సాగించవలసియున్నది. కాని ఆచరణలో లోపభూయిష్టమైన, కాసత విధుల దృష్ట్యా అందరికీ తెలిసే అశేలలోపాలతో, తన కార్యక్రమాన్ని యీ క్రింద వివరించిన విధంగా జరుపుకొనవస్తున్నది. ప్రతిసభ్యునియొక్క ఆర్థికస్థితి, తనిఖీలు - ఉద్యోగి యొక్క ఆర్థికస్థితిమన్నూ, ఆ సభ్యుని కున్న ఆస్థి ఏలు వలలో 1/8 కంటే మించకి మంజూరు చేయదగి యున్నది. యీ సంస్థలు పరిమితిలేని పూచీగలిగి యున్న కారణంవలన, ఒక సభ్యునికి మరో ఇద్దరు సమాన వాటాలు కలిగి యున్న సభ్యులు, వ్యక్తిగత జామీనుపై రు 500/- వరకు ఋణములు యిచ్చే మరకుకూడా వుంది.

అయితే, ఈఋణాలు ఇచ్చేటప్పుడు ఈ ప్రాథమిక సహకారసంస్థలు వ్యక్తిగత ఋణదరఖాస్తులను నిరాకరించాలి. ఆ దరఖాస్తులు గ్రామాధికారులచే పట్టుపై చేయబడ్డతర్వాత కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆమోదించబడిన దరఖాస్తులకు సంఘం తరపున ప్రత్యేక ఋణ దరఖాస్తులను తయారుచేసి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సూపర్విజను ద్వారా జిల్లా బ్యాంకుకు పంపాలి.

యీ ఋణదరఖాస్తు పంపుకునే అప్పుడు, సంఘము బ్యాంకుకు పంపే దరఖాస్తుసమూహాలలో వివరించియుండే అంశాల పర్యవసానంగా, సంఘ కార్యనిర్వాహకవర్గము, మరియు సహకార బ్యాంకు సూపర్విజను కలసి కొన్ని కృత్రిమ అంశాలను సృష్టించవలసి, ఋణములను మంజూరు చేయవలసి యున్నది. అందువలన యీ సంస్థలు, ప్రతిదరఖాస్తుదారుని వద్దనుండి పొందవలసిన వ్యక్తిగత దరఖాస్తులను పొందకనే, నేరుగా సంస్థనుండి తమ ఇష్టానుసారం నిర్ణయమైన దరఖాస్తుదారుల పంతకాలతో కేంద్ర బ్యాంకుకు పంపే పద్ధతి అలవాటుంది. తత్ఫలితంగా, సంస్థ ఆశించిన ఆశయాలకు విరుద్ధంగా ఆచరణలో నడచుకోవలసిన పరిస్థితులు, ప్రభుత్వ విధానాలే కలుగుతున్నాయి. ఉదా: సంస్థ నిబంధనలను అనుసరించి, ఋణముకోరే ప్రతి సభ్యుడు యీ ప్రాథమిక సహకార సంస్థల నిబంధనలను స్వీకరించి తానుకోరే ఋణాన్ని నియమిత, స్వల్పకాల వాయిదాలో (ఒక సంవత్సరంలో) తిరిగి చెల్లించేటట్లు వున్నట్లు ఆ దరఖాస్తులో పేర్కొనాలి. ఇక రెండవ విషయము, తాను ఏ కార్యముకొరకు ఋణము కోరుచున్నాడో, ఆ కార్యక్రమమునకు తాను ఖర్చుపెట్టే మొత్తము, ఆ సంవత్సరకాలములో తానుకోరిన ఋణముకంటే తక్కువగా యుండకూడదు. యీ ఆ కార్యక్రమానికి ఎంత మొత్తము ఖర్చు అగునో అంతవరకు (అప్పుతీసుకునదలచిన మొత్తము) మిగులబెట్టి తీర్చగలిగివున్నట్లు (యదార్థంగా ఆచరణలో లేకున్నను) యీ ఋణ దరఖాస్తులో పేర్కొనాలి (యీ ఇవన్నీ కాక తనకు ఏయేరూపాల్లో యీ ఖర్చులకు, ఋణములబెట్టే స్తోమతకు రాదగిన ఆదాయ వనరులున్నవో వాటినికూడ యీ దరఖాస్తులో వివరించాలి. అంటే తనకు వ్యవసాయాదాయము, ఇతర విధములైన ఆదాయముచేరి, దరఖాస్తు దారునికి కుటుంబఖర్చుకు, వ్యవసాయ ఖర్చులకు, ఋణవిముక్తి ఆయోగ్యతకి, కలిసి సరిపోవాలి. యీ అంశాలు, దరఖాస్తు సమూహాలలో (సంస్థ పంపే ప్రతులలో) అంకెలగారడిగా సృష్టి చేసివేయటంతప్ప, మరోమార్గం కనుపడుటలేదు. యీవిధంగా సహకార సంస్థల నిబంధనలలో ఆచరణకు పొంతన కుదరనిపద్ధతులు చొప్పించడం మూలకంగా - సంస్థ పని విధానంలో ప్రతిచోట "దేవుని" అంకెను చేయడం జరుగుతూంది. ఈ అవకాశం ఉపయోగించుకొని, సంస్థ పాలకవర్గ సభ్యులు సంస్థలను తమ జేబుసంస్థలుగా మార్చుకోవడం జరుగుతూవుంది.

పర్యవసానంగా, ఆస్థిలేని ఆస్తులకు, పాలకవర్గ సభ్యులకు జామీనుల మూలంగా, అప్పులు మంజూరు చేసినట్లు ఋణ దరఖాస్తులు పంపి, అలా పొందిన ఋణాలను, పాలవర్గ సభ్యులు స్వప్రయోజనపరచుకొని ఈ సంస్థలను అవినీతికి పుట్టిండ్లుగా తయారు చేస్తున్నారు. దరఖాస్తుదారునకు, ప్రాథమిక సహకారసంస్థకు మధ్యవుండే లావాదేవీలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 1.75% మార్జినుతో, ఋణాలు మంజూరు చేయటం మూలాన, సహజంగా యీ సంస్థలెక్కల్లో నిల్వల్లోవుండేలాభాలుగాక వాటాధనముపై వచ్చే ఆదాయాలైతే సేమి, చాలమంది సభ్యులకు యీ సంస్థల కార్యవిధానము తెలియక ఏదో అవసరానికి మనకు అప్పు ఇచ్చారనే పాకులో కార్యనిర్వాహకవర్గ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకోలేకపోయిన ఫలితంగా యీ సహకార సంస్థల అధ్యక్షులే చిన్నతరహా పెట్టుబడిదారులుగా గ్రామసీమల్లో తయారవుతున్నారు. ఈ జాయకమన్నులు రుణాలు వసూలుచేస్తే రకరకాలుగా ఇవ్వగలరు.

కొండూరు వెంకటసుబ్బయ్య

గట్టిగా నిలదీసి అడిగితే, మరోమాట ఇవ్వరనే భయం.

ఈ ప్రాథమిక సంస్థ తయారుచేసిన ఋణ దరఖాస్తులను, కేంద్రబ్యాంకు సూపర్విజను ద్వారా బ్యాంకుకు పంపిన తర్వాత, కార్యనిర్వాహకవర్గం ఋణాన్ని మంజూరుచేయాలి. (అయితే యీ ప్రాథమిక సహకారసంస్థ కార్యవర్గం కేంద్రబ్యాంకు, పాలకవర్గ సభ్యులు (గ్రూపుకు చెంది వుండాలి.) తన గ్రూపుపైతే, ఎన్ని కూట్లుండినా మంజూరై వచ్చును. ఆ మంజూరు వుత్తరువును అనుసరించి, తర్వాత జామీను పత్రములు (సెక్యూరిటీ బాండ్స్) ఆయా పత్రములు (కూట్టు గేజ్ డీడ్స్) వ్రాయించి సబ్ రిజిస్ట్రారువారి కార్యాలయంలో ఆయన అప్పు పత్రాలు రిజిస్టరు చేయించుకొంటున్నారు. (యీ పత్రాలకు స్టాంపుడ్యూటీగాని, రిజిస్ట్రేషను చార్జీగాని, ప్రభుత్వం మినహాయించింది. కాని, సబ్-రిజిస్ట్రారులు గాని, వారి కార్యాలయ సిబ్బంది గాని, వారి నియమిత కాలానికి మించి పనిచేయుటవలన పొదుపు సంస్థలకు కమిటీ సిఫారసుల పర్యవసానంగా ఏర్పడిన అనవసరపని దృష్ట్యావారికి ఏదో కొంత మామూళ్ళరూపంలో ముట్టచెప్పకుంటే తప్ప, వారికి నియమించిన నిర్ణీతసంఖ్యకంటే, హెచ్చు సంఖ్యలో యీ పత్రాలు రిజిస్ట్రేషను కాక). యీ పరీక్షకు వాయిదేసే పత్రాల సంఖ్యే నిదర్శనము)

ఇక, యీ పత్రాలు రిజిస్ట్రేషను అయినతరువాత షెడ్యూలు ఆస్తిపై ఏలాంటి తగాదాలేదని 13 సంవత్సరాల క్రితం నుండి సర్టిఫికేటును పొందాలి. యీ సర్టిఫికేటుకూడా, ఏ సంస్థకు చెందిందో ఆ సంస్థ అధ్యక్షుడో లేక, కార్యదర్శియో ఆ సంస కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశ తీర్మానములో జరిపరచి, ఒక్కొక్క ఆయా పత్రమునకు ఒక్కొక్క ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్ కొరకు దరఖాస్తును పెట్టుకోవాలి. ఈ దరఖాస్తును సంస్థ అధ్యక్షునుగాని, కార్యదర్శిగాని సబ్ రిజిస్ట్రారువారికి దాఖలు చేయునప్పుడు ఆ దరఖాస్తులో ఫలానా "ఎ" అను ఆస్తిపై, "బి" షెడ్యూలుపై కోరి యుండు అప్పుకై తాకట్టుపెట్టిన "బి" ఆస్తిపై "వ్రాసియిచ్చిన లేఖ వ్రాయించుకొన్న పత్రములకు తాకట్టులేని సర్టిఫికేటు యిప్పించవలయును" అని వ్రాయించుకొని ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్ యిస్తున్నారు. ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్ను సంస్థ పాలకవర్గం సబ్-రిజిస్ట్రారువద్దనుండి పొందుటగాని, దరఖాస్తులో సమోదు చేసిన షెడ్యూలును ఆధారం చేసుకుని సర్టిఫికేటు యిచ్చే పద్ధతికి విరుద్ధంగా దరఖాస్తుదారుని పేరుమాచి, అతని లావాదేవీలను పరిశీలించి సర్టిఫికేట్ యివ్వడం జరుగుతూంది. ఆదిలోనే గ్రామ రెవిన్యూ అధికారుల పాలబల్యంతో తండ్రిపేరుతో ఆయకం పెట్టిపున్న భూములను కుమారుని పేరుతోతిరిగి సహకార సంస్థల ద్వారా అప్పుకు దరఖాస్తు చేస్తే, తండ్రిచేసిన ఆయకం అడ్డురాకుండా, ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్టు సులభంగా చేతికందుతూంది. యీ విధంగా వ్రాయించుకొనుటవల్ల, యథార్థంగా "ఎ" అనువారి స్వాధీనంలో ఆస్థి లేకపోయినను పై పేరాలలో వివరించిన అవకతవకలవల్ల, అన్నిగండాలు గడచి యిక్కడికి వచ్చినా, ఆ ఆస్తి యితరులకు చెందియున్నా, యీ సర్టిఫికేటులో వ్రాసియిచ్చిన (ఋణ దరఖాస్తుదారు) వారి పేరుతో ఏలాంటి పత్రములు లేవు గనుక సర్టిఫికేటు కూడా తగాయిదా లేదనే వచ్చుచున్నది. దరఖాస్తుదారుని పేరనే సర్టిఫికేట్లు తీయుపద్ధతికి స్వస్తి చెప్పి ఋణానికి హామీయిచ్చిన షెడ్యూలు ఆస్తులపై సర్టిఫికేట్లు తీయుట మంచిది. అందువలన ఆ ఆస్తిపై యదార్థపు తగాదాలు గలుసుకోవచ్చును. పై వివరించిన ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్ విధానంవల్ల ఋణము పొందియున్నారు. యీ విధంగా ప్రభుత్వాన్ని మోసంచేసిన ఘనులు అనేకులు; చెడినసంస్థలు కొల్లలు. కాన యీ విధానము రద్దుచేసి "ఆయకట్టు ఆస్తిపై" ప్రాథమికంగా తీసుకొని ఎక్స్ ట్రాక్ట్ సర్టిఫికేట్లను మంజూరు చేయవలసినట్లు, సహకార సంఘాలకు గట్టి నిబంధనలను రూపొందించాలి. యిక యీపత్రములు, సర్టిఫికేట్లు పొందిన అనంతరము, కేంద్ర బ్యాంకుకుపోయి ఋణాలను తీసుకొనవచ్చిన తర్వాత, ప్రాథమిక సహకార సంస్థ కార్యదర్శిగాని, అధ్యక్షుడుగాని దరఖాస్తుదారులకు చెల్లించి "అప్పుల బిట్వాడా రిజిష్టరు"లో, సంతకమును పొంది, చెల్లించుని హెచ్చువుంది అధ్యక్షులు, 2 నుండి 10 శాతం వరకు, దరఖాస్తుదారువద్ద మామూళ్లు మినహాయించుకొని అప్పులు బిట్వాడా చేయవలెను.

సహజంగా యీ సంస్థలు గ్రామాల్లోని భూస్వాములు అధీనంలోవున్న కారణంగా యీ అప్పులు మంజూరు చేసి యిప్పించే అధ్యక్షులకు పెట్టిచారీలు, అంజీలు వగైరా మామూళ్ళు కూడా జరుగుతూనే వున్నయ్.

ఇక వసూళ్ళలో వారికి అడ్డేలేదు. వారి యిష్టంవచ్చినట్లు (పదరిస్తారు. యీ వసూళ్ళలో యీ ఘరానా అధ్యక్షుల్లో కొందరు పంట కాలంలోనే, కళ్ళంలోనే ధాన్యం కొలచి వారిండ్లలో నుంచుకొని, రైతులకు ఋణాలు చెల్లించినందులకు రశీదు లివ్వకపైధాన్యంతోనే, "సహకార పద్ధతి మార్కెటింగ్ సంస్థల్లో" తాకట్టు పెట్టి, ఆ పైకంలో కొంత చెల్లించి, మాయవ్యాపారంచేసి, ఆస్తులు సంపాదించేవారు కూడా లేకపోలేదు.

యిటీవల ప్రభుత్వం, యీ సొసైటీల నిర్వహణకు లోపాలను సవరించి మంచి మార్గాల్లో పెట్టేందుకని, కొంత మంది పౌష్టికులైన గుమస్తాలను ఏర్పాటు చేసుకొన్నదని, తద్వారా దీన్ని అభివృద్ధి పరచి సహకార సంఘాలను

(మిగతా 8వ పేజీలో)

కరువు ప్రాంతపు ఆకలి కేకలు

కలకాలం కరువులతో
కాపురాలు ఏగలేము
ఒకటి రెండు ఏండ్లా
ఓపిక లేదింక మాకు!
బ్రతుకునకూ వర్షానికి
ఏ బ్రహ్మ ముడేసినాడు?
నిసలైన స్వరాజ్యము
అసలైన ప్రజారాజ్యము!
అమాత్య పుంగవులు
అంతా మనవాళ్లాయిరి!
ఆకాశం ఎడారి అయితే
పాతాళగంగ ఘోషిస్తున్నది!
లక్షలాదిగల భగీరథులు
తక్షణం గంగను తెస్తారే!
అపార సముద్రాన్ని సైతం
అనుకున్న చోటికి మళ్లిస్తారే!
ఇళ్ళూ-వాకిళ్ళు విడిచి
వెళ్ళలేక బ్రతు కేందుకు
కొండల్లో ఆకు అలము
వంటిపూటకైనా లేదే?!
దీపానికి లేకున్నా
కాపురాలు చేస్తాము
ఒంటిగుడ్డ ఒకటుంటే
ఓపిక పడతాము గాని
ఆకలైతే ఓర్చలేము
కోట్ల పన్ను లిస్తున్నాము
తిరుగుటకు తిన్నందుకు
కార్లకి కైవారానికి
లక్షోప లక్షలు
ఖర్చులు పెడుతున్నారే!
కోట్ల కోట్లు బడ్జెట్టని
ఏటా నోరూరిస్తారే!
'అన్నమో రామచంద్రా'
అని అరచే అన్నార్తులకు
గుక్కెడు గంజినీళ్ళు
పోసేందుకు డబ్బులేదా?
మీ దిబ్బ రాజ్యంలో!!
అందమూ, ఆరోగ్యం
చిందే మా అర్ధాంగనలు
సగం చిరిగిన చీరల్లో
చిక్కిన శరీరాలను
దాచుకోలేక దీనులై
మగవారికి దూరంగా మనుల్తారు
మూడు పూటలు తిని
మారాంచేసే మా బిడ్డలు
ఏడ్వలేక మూగవారై
గోడలకు ఒరిగినారు!!
మా పల్లెలన్ని స్మశానంగా
తెల్లవారిపోతున్నాయి.!
పగలంతా పశువులు
పొలాల్లో దుమ్మునాకి
ఇంటికొచ్చి యజమాన్ని చూచి
ఏడ్వలేక ఏదో సంజ్ఞచేస్తాయి!
ఇదంతా మన మంత్రులకు
వినుటకు విడ్డూరంగా వుంది
ఆకలి - దారిద్ర్యం ఎన్నడూ
అనుభవించని అమాత్యులకు
అంతా అబద్ధం!!
అంతా మిథ్య!!
యాచకులంగాదు మేము
యజమానులు గారు మీరు
అధికారం మీకు యిచ్చి
అడిగే హక్కు పొందినాము
ఇందుకనే అడుగుతున్నాము
అన్నిటికీ గుండెనున్నయితే
ఎన్నాళ్ళిక సహిస్తాం?
అన్నిటికీ ఓర్చుతాము
ఆకలైతే ఓర్చలేము!!

— పి. యస్.

కమ్యూనిస్టువ్యతిరేకత పేరిట అమెరికాలో జరిగే వింతలు

మానవసమాజానికి కమ్యూనిజం ప్రమాదకరమైనదని ఇప్పటికీ అక్కడివారకూ అమెరికన్ల అభిప్రాయం. ఇప్పుడు అనేకమంది అమెరికన్లు కమ్యూనిస్టు వ్యతిరేకతకూడా సమాజానికి ప్రమాదకరమని కనిపెట్టడం ప్రారంభించారు. నమ్మండి! నమ్మకపోండి!!

రూజ్ వెల్టు, ట్రూమన్‌లు కమ్యూనిస్టులేనని చెప్పేవారు, బిషప్ హోమ్స్ కమ్యూనిస్టు అనేవారు, కెన్నెడీస్తూడా కమ్యూనిస్టే అనేవారు. అమెరికాలో బోలెడంతమంది వున్నారు. అమెరికన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎర్ల్ వారన్ కూడా కమ్యూనిస్టే అని మరికొందరంటారు. వీళ్ళ దృష్టిలో 'కమ్యూనిస్టు వ్యతిరేకత' లేని వాళ్ళంతా కమ్యూనిస్టులే. ఇలా ఎవరి మీద పడితే వాళ్ళ మీద కమ్యూనిస్టు ముద్రవేసే సంస్థలు — చిన్నవీ, పెద్దవీ — అమెరికాలో యాభైదాకా వున్నాయి. వీటిలో ముఖ్యమైనది జాన్ బిర్చ్ సొసైటీ.

జాన్ బిర్చ్ అంటే ఎవరు?

ఎవరీ జాన్‌బిర్చ్? ఇతడు వైనా అంతా కమ్యూనిస్టుల పనిమనిషే. రోజుల్లో అక్కడ వారికైన అమెరికన్ సైనికుడు. దాంతో ఆతనికో పెద్ద బిరుదయ్యాడు. అతని పేరే యీపార్టీకి పెట్టారు.

పందొమ్మిదో శతాబ్దపు కన్సర్వేటివ్ వాని ప్రతిబింబమే ఈ జాన్ బిర్చ్ సొసైటీదృష్టిలో కమ్యూనిస్టే. మితవాద కమ్యూనిస్టులే. 'లిబరలిజం' అనేది సంక్షేమరాజ్యం వంటిదనీ, సంక్షేమ రాజ్యమంటే సోషలిజమనీ, కమ్యూనిస్టులుసోషలిస్టులనీ చెప్పకుంటారనీ, అందువల్ల లిబరలిజమంటే కమ్యూనిజమేనని వారి వాదన.

హేతువు అనేదాన్ని బూరి చేయడానికి ఇంత ఘనమైన తర్కం ఇదివరకున్నదూ, ఎక్కడా ఉపయోగించి ఉండలేదేమో!

ఈ జాన్‌బిర్చ్ సొసైటీకి సొంత కార్యక్రమం మొదటి వుంది. దాని ప్రకారంవిశ్వరాజ్య సమితిఅంతర్జాతీయ కమ్యూనిజానికి సాధన మవటంవల్ల అమెరికా బహిరాసనుండి వైదొలగాలని దీని ఉద్దేశం.

ఆదాయపు పన్ను అనేదాన్ని పూర్తిగా రద్దుచేయాలని దీని ఆశయం. ఎవరితోనూ పొత్తులేకుండా తమ దేశం ఏకాకిగా ఉండాలని దీని అభిప్రాయం.

అమెరికా రష్యాలో మాట్లాడకూడదనీ, రష్యాలో జరిపే సంభాషణలూ, రాయబారాలూ "దేశద్రోహకరమైన"వని దీని వాదన.

అన్ని జాతులూ సమాన స్థాయిలో వుండాలని దేనికి ప్రయత్నం కమ్యూనిస్టు ప్రేరితమని దీని ప్రచారం.

యూరులు కమ్యూనిస్టులకు సంముఖులని దీనిభావం. అంతేకాక యూరులవ్యతిరేకతను కూడా దీని బోధిస్తుంటారు.

ఈ సొసైటీవారుగానీ, దీని సహచరులుగానీ అమెరికాలోవున్న పార్శ్వగ్రంథాలన్నీ పరిశీలిస్తూ వుంటారు. తమ అభిప్రాయాలతో ఏకీభవించని పుస్తకాలను తీసివేయించటం, కొత్త వాటిని పెట్టించడం దీని కార్యక్రమం.

తక్కువ అంచనా వేయరాని ప్రచారం

దీని ప్రచార ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఐదు శాతం జనాభా యీ సొసైటీ అంటే ఎంతో మక్కువ ప్రదర్శిస్తోంది. ఇంకా ఎంతెంతో దీనివైపు ఆకర్షింపబడటానికి కూడా అవకాశాలున్నాయి.

తటస్థ అమెరికాలో ప్రవేశపెట్టిన వైద్య భీమాప్రణాళికవల్ల తమ రాబడి తగ్గిపోతుందని భయపడుతున్న డాక్టర్లు ఎందరో యీ సొసైటీకి పాలుభూతి పరులుగా తయారయ్యారు. ఆ పథకాన్ని జాన్‌బిర్చ్ సొసైటీ ఎదిరిస్తోంది.

గృహనిర్మాణంకోసం ప్రజలకు ప్రభుత్వం, ఏమీ సహాయ మిచ్చరాదని యీ సొసైటీ కాదిందడంవల్ల ఇళ్లు కట్టించే కంట్రాక్టర్లందరో దీనికి స్నేహితులయ్యారు.

పళ్ళ జబ్బురాకుండా నివారించడానికి గాను, వైద్యుల సలహాపై ఈ మధ్య అమెరికా ప్రభుత్వం కొన్ని కొన్ని చోట్ల నీళ్ళలో మందు కలిపి పరిశుభ్రం చేస్తోంది. స్వేచ్ఛకు పైన్నున్న దర్శిలోసహా, ఎన్నో చోట్లలో యీ పద్ధతికి వ్యతిరేకం. ఇలా కొల్లలు మందు కలపటమనేది అమెరికన్ల శరీర పుష్టిని క్షీణింప చేయడానికి కమ్యూనిస్టులు పన్నిన పన్నాగమని యీ సొసైటీ ప్రచారం చేస్తోంది.

వీటినిబట్టి అమెరికా ఎంత పిచ్చిదైపోతోందో స్పష్టం. ఇంకా చూడండి! 1964 లో అమెరికా అధ్యక్ష పదవికి తీవ్రంగా పోటీ చేయబోతున్న సెనేటర్ బారీ గోల్డ్‌వాటర్‌కు ఈ సొసైటీ ఎంతో అండగా ఉంటుందిట!

అమెరికాలో అతివాదశక్తులు లేకపోయేసరికి మితవాదశక్తులు విచ్చలవిడిగా విజృంభించి అమెరికన్ పౌరుల్ని ఈ విధంగా ఎంతో కంగారు పెడుతున్నాయి. కెన్నెడీకూడా యీ ప్రచారంముందు ఆట్టే తట్టుకోలేకపోయాడు.

— (కె. ఆర్. యం. ఆర్గనైజరుమంచి)

విశాలాంధ్ర

వ్యంగ్యం:

★ చెప్పుల జత ★

క్రాళ్ళకింద కార్డ్రోడ్డు, నెత్తినపడి ఎండ నసాళాన్ని సంగీతం పాడించే ఓ మధ్యాహ్నం-రోడ్డు కంటుకున్న మడాల్ని బాధతో లాగేను. కాలికంటుకున్న కాటి పెచ్చుపూడి, కలకత్తా కాళీకన్ను మెరుపులా నవ్వింది మేను.

'కాళ్ళకి చెప్పుల్లేని బండిలాగేవునిని, నా అవస్థకి జాలిపడు మా కూడాదు.

'కరిసం మనిషికి కూడా - గుడ్డా నీడైనా వుండాలి' అనే గీతం. దాన్ని రానిన, పలికిన, కవి, గాయక, బలగాన్నంతా ధిక్కరించి-కరిసం ఉద్యోగికి కాళ్ళకి చెప్పయినా ఉండాలి' అనే నగ్నసత్యాన్ని ఇంతమంది కవి, గాయక శిఖామణులు ఎందుకుగుర్తించలేదో అర్థంకాక అరనిమిషం నసాళానికి అంటిన చొధలోంచి పుట్టిన కవిత్వం అప్రయత్నంగా పలికిపోయింది నాలోంచి.

ఆ పలికిన మహాకు భావులు కళ్ళకి, కాళ్ళకి జోళ్లు, నెత్తిన టోపీ ఉంటేనే గాని గుమ్మం దిగరు. ఇంకా అవస్థ ముంటే కారులో తప్ప బయటికి రారు. కాబట్టి వాళ్ళకా బాధ తెలిసినకున్నాను.

పూరగుడిసెల ప్రజల్ని పీడించే రాక్షసులు అంతకంటే నరకయాతనలో కొత్త అవతారాలై ప్రజల్ని పిండుకొనే - తంత్రరాక్షసీ, యంత్రరాక్షసీ - లంచరాక్షసీ, దరిద్ర రాక్షసీ, ఇట్లాంటివి. అందులో ఆర్థిక రాక్షసి-పరిగ్గా పట్టక, పడికోజు లుందనగా పట్టుకు పీడిస్తుంది ప్రతి ఉద్యోగిని. ఇది వాని జన్మ హక్కుకూడా అని వొప్పుకోవాలి.

ఆ ఆర్థిక భూతంకొరివిలో రోజులు లెక్కిస్తూ ఉండగా నా చెప్పుల జత తన సంతోషంలో ఇంచుమించు మించుకొంది. కింద మంజాలు (అప్ సోల్‌తో సహా) అట్టంతా అరిగి మీద పట్టీలతో సంబంధాన్ని తెంచుకుని చూపు పైదూలాలమీద విశ్రాంతి తీసుకుంటున్నాయి.

అరిగిన చెప్పుల్ని, చిరిగిన బొక్కాని, చూస్తే ఎందుకో నాకు చాలా జాలేస్తుంది. ఇన్నాళ్లు నాటి పేదకు తుచి నాటి అవసరం తీరగానే కనుమరుగు అయిపోయిన ఆవుపలె కృతజ్ఞతైనా లేకుండా పైకి తరమడం ఏమీ సమంజసం కాదనుకుంటాను. అది అమానుషం, అన్యాయం అనికూడా నిందారోపణ చేయగలను. అందుకే నా పెళ్ళికోటు పాతదై పెట్టెలో బిగి పురుగులు తినేసినా పారేయ్యడానికి మనసొప్పలేదు. ఓసారు మా ఇంటివాడు మంచం మీద తడిసి ఉండడంచూసి మా ఇంటావిడతో నోరు చేసుకోవలసొచ్చింది.

ఏమిటో ఆ అవినాభావ సంబంధం నాకూ వాటికీ! జీతంరోజు ఏరకం చెప్పులు కొనుక్కోవాలో ఆలోచిస్తూ బ్రిడ్జి మెట్లెక్కుతున్నాను.

ఆఫీసువాళ్లూ - ఫ్యాక్టరీవాళ్లూ అంతా జనంనారీల్లాగే నడుస్తున్నారు' 'నా కొక్కడికే చెప్పుల్లేవు. ఈ ఎండా కాలపు మిట్ట మధ్యాహ్నం వేళ' అనే సందేహంతో అందరికాళ్ళూ పరికించాను. బాటా స్లిప్పర్స్, ఫ్లైకు షూలు, కాన్‌పూర్ చెప్పులు, కాబూలీ కాండల్స్, పాంజిజోళ్లు, - ఆఖరికి పైరుచెప్పులు, కర్రపాంకోళ్ళు, ఇంకా-ఇంకా అలా-అలా ఎన్నో! చెప్పలేను. నేనే పాదచక్షులలేని బాట పారిని. అలాగే చూస్తూ ఉండిపోయాను. బూట్ పాలిష్ కుర్రాడు కాళ్ళవైపు ఆశగా చూస్తున్నట్టూ - మంగలి తల, గడ్డంమీద కాంక్షగా చూస్తున్నట్టూను.

బ్రతుకుమీద గొప్ప తిరుగుబాటు బయల్దేరింది-"ఏం బ్రతుకునాది" అని.

ఆ చెప్పుల్లో మేలురకమైనవి - ఎప్పుడో కొంటుమని నేను. కాని జీతం వరకూ "కొంటాను" అనేమాట మళ్ళీ నెలకొత్త పదంగా వాడుతుంటాను అదేమాట గోడమీద 'రేపు' అనే పదాన్ని రోజూ చదువుతున్నట్టు.

ప్రస్తుతం చెప్పుల్లేని బాబోటి వాళ్ళనిచూసి సంతోషపడుతున్నాను.

శ్రీ వై. చంద్రరావు

చెప్పులులేకుండా అలవాటు చేసుకుంటే - జీవితానికి ఓ ఖర్చు తగ్గుతుందనే అభిప్రాయానికి వచ్చాను. అప్పుడే రెండుసార్లు బాటనజేర్లు గోళ్లు కిరిలి రాయితో వైరానికి తలపడ్డాయి పాదాలు. మడంలో మొన్న గాజు పెంకు గీయకుంది, ఒకటి రెండు రాళ్లు నొక్కుకుని సలుపు. కనక చెప్పులు అత్యావసరంగా ఉండాలనే నిర్ణయానికి మారుతున్నాను.

నడవడం కష్టంగా ఉండి సాయంత్రం ఇంటికెడ్డతో వడట్టాను. కంకరవున్న ఆప్రదేశమంతా, అక్కడక్కడ రాళ్లూ రప్పలూ చూస్తూ కొంచెంగెంతినడవాలనిపించింది. నొప్పివల్ల కాళ్లు సరిగ్గా పడక, లయతప్పి, పంగరించి అడుగు లేస్తుంటే - మా బంధు వొకాయన పలకరించి - "తటస్థ మీకు ఏమైనా జబ్బా?" అన్నాడు నిర్లిప్తంగా.

"అబ్బే ఆలాంటి దేమీ కాదండి కాస్త కాళ్లు నొప్పులై...కాబోలే విసకేతను.

"తక్కువగా మంచిడాక్టరుకి చూపించి ట్రీట్ మెంటు చేయించుకోండి!- ఇలాంటి జబ్బులు చాలా ప్రమాదం. పిగ్గుపడకండి!...అలాంటి కొంపలకి వెళ్ళడం కూడా మంచిది కాదు" అని హితోపదేశం.

ఆత్మజాన ఆయన్ని నమ్మించడం నాకేకాదు, ఎన్నో చేటి మాటున జరిగిన ఘోరాల్ని రుజువు చెయ్యలేని న్యాయాధికారుల తరంకూడా కాదు - అదోలా నవ్వుతూ వెళ్ళిపోయాడాయన.

నా అవస్థ చూసే మాణిక్యం అన్నాడు "ఒరే! ఎందుకురా అలా బాధపడతావ్, ఓ పది రూపాయలు అప్పయినా చేసి చెప్పులు కొనుక్కోరా!" అని.

"అదే చేస్తే మా రెండో అమ్మాయి మంచులేక మూడు నెలలకిందట తన నూతేళ్ల ఆయుస్సుకి తిలోదకాలు ఇచ్చుకోబోతోను" అన్నాను.

"అయితే ఏం చేద్దామని ఉద్దేశం?"

"అప్పుచేసి చెప్పుల్ని కొనకూడదు" అని దృఢ నిశ్చయంతో అన్నాను.

"అయితే లెగిన చెప్పుల్ని రిపేరు చేయించు."

ఈ సలహా నాకు నచ్చింది.

పడ్డీలేకుండా రూపాయి అప్పుగా ఇస్తానన్నాడు మాణిక్యం.

ఎందుకంటే స్వతహాగా నేను కాస్త పొదుపైన వాణ్ణి అప్పు అంటే భయపడుతుంటాను. అందుకే అప్పుడప్పుడు పిల్లలకి పాలడబ్బాలు కూడా లేకుండానే గడిపేస్తుంది మా ఆవిడ. ఇది నా సలహా, ఆజ్ఞమాయిషీ, యాజమాన్యమూను.

పూళ్ళో ఎండలు పేలిపోతున్నాయి. పిడికోడ్లన్నీ ఆకలికి బాచిన నాలికల్లా మండుతున్నాయ్. బొబ్బలెక్కిన పాదాలు సూర్ మీద పెట్టి ఈజిప్టైనలో కూలబడ్డాను. తలమీద మాయపై రెండుజతల పాతజోళ్లు, పావురపు జంటల మల్లే కూచున్నాయ్.

నన్ను ప్రేమించి నా పాదాల జాగ్రత్తతీసుకున్న జతలు-ఆజన్మాంతం తమ జీవితాన్ని లప్పించిన సేవాధ్యయం. జీవంలేని పరోపకారులు - నిస్వార్థపరులు - విశ్వాసపాత్రులు -నాఆప్తులు ఆ రెండు జతలూ.

ఒక జతకి అట్టలకి క్రిందరంధ్రాలు ఏర్పడ్డాయి వేళ్ళ దగ్గరా, మడం దగ్గ

నర్మెట బ్లాకు వ్యవసాయ కార్మికుల అధ్వాన్న స్థితి

ప్రభుత్వం నిర్ణయించిన కూలిరేట్లను, ప్రస్తుతం ఇస్తున్న కూలిరేట్లకు గల తేడా

వరంగల్లు జిల్లా జనగాం తాలూకా నర్మెట బ్లాకులో వ్యవసాయ కార్మికుల స్థితిగతులు చాల అధ్వాన్నంగా వున్నాయి. ఈ బ్లాకు ప్రధానంగా మెట్ట ప్రాంతం. ఇక్కడ ప్రధానమైన పంట వరి. చెరువు, కుంటల క్రింద, మోటబావులక్రిందవరిసాగుఅవుతుంది. మోటబావుల క్రింద సాగయ్యే మాగాణి భూములు విస్తీర్ణం ఈ బ్లాకులోని మొత్తం గ్రామాల్లో మొత్తం మాగాణి విస్తీర్ణంలో సుమారుగా నాల్గింట ఒకవంతుమాత్రమే కుంటుగానికి మించకుండానూ వుంటుంది. లేయింబర్లు రైతులు, కూలీలు విపరీతమైన చేయవలసి వుంటుంది.

ఈ ప్రాంతంలో పాలేర్ల సంఖ్య గణనీయంగా వుంది. పంచాయతీల ప్రతి గ్రామంలో సుమారు 100 కు తగ్గకుండా 800 వరకు పాలేర్ల సంఖ్య వుంది. పాలేర్లలో చిన్న వయస్కుల సంఖ్య - 8 సంవత్సరములనుండి 14 సంవత్సరములలోపువారు-దాదాపు సగభాగం వుంది. 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరముల లోపు వయస్సు కలిగిన పాలేర్ల సంఖ్య మొత్తం పాలేర్లలో నాల్గవవంతు వుంది. ఈవిధంగా పాలేర్లు చిన్న తరగతి, మధ్యతరగతి, పెద్ద తరగతి అని స్థూలంగా 3 తరగతులుగా వున్నారు. కొన్ని గ్రామాల్లో ఈతరగతి విభాగాలు కూడా ఇచ్చే జీతాలనుబట్టి మూడు 4, 5 తరగతులువరకు పెరుగుతుంది. వారి సంఖ్య చాలస్వల్పం. కనుక ప్రధానంగా పాలేర్లు 3 తరగతుల క్రింద పరిశీలించవచ్చు. మొదటి తరగతి, మధ్య

శ్రీ ఓంకార్

కన్వీనర్,

కరంగల్లుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం

తరగతి పాలేర్లలో ఎక్కువభాగం ప్రధానంగా వేద, మధ్య తరగతుల రైతులదగ్గర పుంటారు. పెద్ద తరగతి పాలేర్లలో ఎక్కువభాగం ప్రధానంగా ధనిక రైతులదగ్గర, భూస్వాముల దగ్గర వుంటారు. పాలేర్లు పనిచేసే కాలంగూడా చాల హెచ్చుగా వుంది. చిన్న తరగతి పాలేర్లు 12 గంటలు పని చేయాలి. పెద్ద తరగతి పాలేర్లు 16, 18 గంటలు పనిచేయాలి. మధ్య తరగతి పాలేర్లలో కొందరు 12గంటలు మరికొందరు 16 18 గంటలు పని చేస్తారు. ఇది తాము జీతమున్న యజమానుల పనిబట్టి, వారికి వుండే ఇతర పాలేర్లనుబట్టి ఆధారపడి వుంటుంది. పెద్ద పాలేర్లలో చాలమంది సంవత్సరంలో ఎక్కువభాగం తమ యింటి దగ్గరగూడా వుండరు. పశువుల కొట్టాలదగ్గర, బావులదగ్గర, పైరల దగ్గర, కాళ్ళాలదగ్గర, కప్పలదగ్గర కాపలాలు పరుండ వలసి వుంటుంది. దీనినిగూడా పగంటల క్రింద లెక్కకట్టటం అవుసరం. అలాంటప్పుడు వీరు పనిచేసేకాలం 24 గంటలుంటుందనడం అతిసయోక్తి కాజాలదు.

వీరికి చ్చే జీతాలు చాల తక్కువగా వున్నాయి. పాలిపురం, తరగొప్పల, లైరాన్ పల్లె, చెలిదండ, పాపుడుంతాపురం, పాపురం, నర్మెటు, అమ్మాపురం పోతారం, అక్కారాజుపల్లె, అంకుశాపురం, నాగారం, వంగపల్లి మున్నగు గ్రామాల్లోయున్నవి జీతాలు స్థూలంగా క్రింద విధంగా వున్నాయి:

పెద్దతరగతి పాలేర్లకు: సాలుకు కనిష్టం: 8 బుస్తు*కొన్నలు లేక 4 బుస్తువడ్లు
గరిష్టం: 6 ,, ,, లేక 6 ,, ,,

రెండవతరగతిపాలేర్లకు: సాలుకు కనిష్టం: 2 బుస్తు కొన్నలు లేక 8 బుస్తువడ్లు
(మధ్య తరగతి)
గరిష్టం: 8 బుస్తు కొన్నలు లేక 4 బుస్తువడ్లు.

మూడవతరగతిపాలేర్లకు: సాలుకు కనిష్టం: 1 బుడ్డి కొన్నలు లేక 1½ బుస్తువడ్లు.
(చిన్న తరగతి)
గరిష్టం: 2 లేక 1½ బుస్తు కొన్నలు లేక,
4 లేక 2 బుస్తు వడ్లు.

* బుడ్డి అనగా 40 తులాలతోటి 8 శేర్లు (ధాన్యపు తూకం కొన్నలైతే 8½ శేర్లు) పాలేర్లకిచ్చే బుడ్డి చిన్నదిగా వుంటుంది. 1, 2 శేర్లు లేదా కలిగి తక్కువగా (6, 7 శేర్లు కలదిగా) వుంటుంది..

పెద్దతరగతి పాలేర్లకు ఈ జీతాలుకాకుండా సంవత్సరానికి సుమారు 3 సెలల జీతం పెట్టుబడిక్రింద యిస్తారు. కొన్ని గ్రామాల్లో భిక్షాల క్రింద కొంత ధాన్యంలేక కొన్నలు యిస్తారు. కొన్ని గ్రామాల్లో యివ్వరు మధ్య తరగతి పాలేర్ల కొన్నిచోట్ల కొంత పెట్టుబడి క్రింద 1 సెల జీతం వరకు యిస్తారు. కొన్నిచోట్ల లేదు. చిన్న తరగతి పాలేర్లకు ఏదోకొద్దిగా పంట కళ్ళాలమీద కుదురులని పెట్టే భిక్షం తప్ప పెట్టుబడి అంటూ ఏమీవుండదు. పొగాకు సెలకు పనాశేసు యివ్వాలనే ఆచారం కొన్నిచోట్లవుంది. మరికొన్ని చోట్లవుండదు. మరికొన్ని గ్రామాల్లో సంవత్సరానికి పొగాకు క్రింద 3 రూపాయలు మాత్రమే యిస్తున్నారు.

కొన్ని గ్రామాల్లో కొంగడి చెప్పులు పర్యుగూపేలా యిస్తూ తక్కువనిండి పాలేర్లు తొలగించబడినప్పుడు తిరిగి వాటిని వాపసు తీసుకొంటారు. మరికొన్ని గ్రామాల్లో సంవత్సరానికి చెప్పులక్రింద 3 రూపాయిలు, కొంగడి క్రింద 2రూపాయిలు మాత్రమే యిస్తున్నారు. కొంగడి పదుపాయం, పొగాకు పదుపాయం మధ్యతరగతి పాలేర్లకు తక్కువ. చిన్న తరగతి పాలేర్లకు కూడ్యం. పెద్దతరగతి, మధ్య తరగతి పాలేర్లకు రూ 0 నుంచి 100 రూపాయలవరకు మితిలేకుండా అప్పు యిస్తారు. కాని ఈ అప్పుస్వీకారం అటు రైతు, ఇటు పాలేరుయిరువురుకూడానూ పాలేరు కివ్వబడే జీతంనుండిగాని లేక పెట్టుబడి రూపేణగాని కొంత భాగం నిలవ వుంచుతారు. ఈ నిలువ వుంచబడే ధాన్యానికిగాని కొన్నలకుగాని బజారువర కిట్టరు. సామాన్యంగా ఈ లెక్కలు తెలుగుసంవత్సరానికి చూచుకుంటారు. కాని మిగల్చబడిన ఈ ధాన్యానికి కళ్ళాలబాటి ధరనుగాని, లేక అంతకు తక్కువ ధరగాని కట్టి ముదరా మామకుంటారు. దీనివలన పాలేరు మాటికి 10, 15 వంతుల ధర కొన్ని సందర్భాల్లో యింకా హెచ్చుధర కోల్పోతాడు. మితిలేకుండా అప్పులు యిస్తున్నామని చెప్పే రైతులు ఈ రూపంలో-ధర తక్కువ కట్టడంలో పూడ్చుకుంటున్న విషయాన్ని మరువరుగదు.

ఇక్కడ ప్రత్యేకంగా గమనించవలసినవిషయమేమంటే సైనపెల్సపాలేర్ల జీతవాలు కరిమ్మరేట్లు శేవలం కెలిదండ, పాపురం, అమ్మాపురం గ్రామాల్లో మాత్రమే (కొద్ది తేడాలతో) ఇస్తున్నారు. ఇవన్నీ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల లోగా అనేక పోరాటాలు జరిపి పాలేర్లు పైవిధంగా తమ జీతవాలను పెంచుకున్నారు. మిగతా గ్రామాల్లో కనిష్ట రేట్లు మాత్రమే కొద్ది తేడాలతో ఇస్తున్నారు. మార్కెటుబుడ్డి 8 శేర్లది అయినప్పటికి పాలేర్లకు జీతాలు కలిబేటుబుడ్డి 1, 2 శేర్లు తక్కువగా ఉంటుంది.

ఈవాడు గ్రామాల్లోవున్న ధరల ప్రకారం పాలేర్లకు యివ్వబడుచున్న జీతాలు, పెట్టుబడులు వగైరాలన్నీ లెక్కకడితే పెద్దపాలేరుకు కనిష్టం 150 రూపాయలు గరిష్టం 210 రూపాయలు; మధ్యతరగతి పాలేరుకు కనిష్టం 100 రూపాయలు గరిష్టం 150 రూపాయలు; చిన్న తరగతి పాలేరుకు (మూడవతరగతి పాలేరుకు) కనిష్టం 40 రూపాయలు గరిష్టం 90 రూపాయలు గిట్టుతున్నాయి. మార్కెటు ధరలు యింకకు తక్కువగానే వుంటాయి.

బుడ్డివడ్లు రు. 2-50, బుడ్డికొన్నలు, రు 8-75.

బుడ్డల్లోవున్న లేదాల వలనగూడా యింకా తక్కువరూపాయలు గిట్టుబాటు అవుతున్నాయి. సంవత్సరంలో ఏ కారణంచేతనైనా అప్పగడపడుచు పనికిరాకుంటే 15 రోజులు వరికి మిగతాదినములకు జీతాలు కట్టుకుంటారు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 8 వ ఉదయం 11 గంటలకు వెళ్ళి 5 గంటలకు సాయంకాలం తిరిగిరావటం.

కూలిరేట్లు = (1) ఉదయంపనికి రెండణాలు (0-12న పై.) (2) మధ్యాహ్నం పనికి: సాలుగు అణాలు (0-25 న.పై.) (3. ఒక్కపూటపనికి: సాలుగు అణాలు (0-25 న.పై.) స్థూలంగా చెప్పాలంటే 8 గంటల పనికి ఆరు అణాలు (0-37న.పై.) ఆరుగంటల పనికి సాలుగుఅణాలు (0-25 న.పై.) కూలిరేటు. మరి పనిపత్తిడివున్న రోజుల్లో మహా పెరిగితే 1 శేర 2అణాలకు మించి పెరగదు కలుపు తీతకు కూడా యిదే పనిసమయాలు, యిదే కూలిరేట్లు.

మెట్ట పైరులకు విత్తులు దట్టుటగాని లేక కలుపు తీతకుగాని పని వేళలు, కూలి రేట్లు యిదేవిధంగా వుంటాయి. వేరుశనగ పీకుటకుకూడా కూలి యిదే రేటున యిస్తారు. పైపనులు సామాన్యంగా స్త్రీలే చేస్తారు. కలుపుతీయడం లాంటి పనికి పురుషులు వచ్చినా అదే కూలి. పురుషులు సామాన్యంగా ఈ ప్రాంతాల్లో ఉదయం ఆరుగంటలకు వెళ్ళి సాయంకాలం 6 గంటలదాకా పనిచేసి యిల్లుచేరతారు. బాగలి దున్నడం, నాటుమాయడం, పొరపనివగైరా కష్టమయిన పనులకి పురుషులు వినియోగించబడతారు. ఈపనికంగా 12 గంటల పనికి ఒక రూపాయిమాత్రమే కూలి డబ్బులు యిస్తారు.

వరి, కొన్నరగాక పైపంట కోతలకు మాత్రం కూలిరేట్లు వస్తురూపేణా యిస్తారు. కొన్న వరికోతకు పనిపనుయాలు కూడా పైవిధంగా నే వుంటాయి. వరికోతకు రెండుపూటలైతే (8 గంటల పని!) 6 సోలలు (తూకం 3 శేర్లు). ఒక్కపూట 6గంటల పనికి 4 సోలలు (2 శేర్లు తూకం) ఉదయం ఒక్కపూటపనికి 2 సోలలు (1 శేరు) ధాన్యం యిస్తారు. సాయంకాలం ఒక్కపూటపనికైతే 3 సోలలు (1½ శేర్లు)మాత్రమే యిస్తారు. కొన్న కోతకు కూడా సామాన్యంగా యిదే రేటుల కొన్నలు గిట్టుతాయి.

పురుషులకు యిదేపనికి స్త్రీలకన్నా 1 శేర 2 సోలలు యెక్కువగా 2 పూటలపనికి గిట్టుతాయి. వరి, కొన్న కాళ్ళాలపై వాటి ధరలు: కొన్నలు సోలకు 8 అణాలు, వడ్లు సోలకు 2 అణాలు వుంటాయి. వీటిని ధరల్లోకి మార్చితే రోజుకు సగటున స్త్రీలకు 3శేర 12 అణాలు, పురుషులకు ఒక రూపాయి వరకు కూలిరేట్లు గిట్టుతున్నాయి.

వేసవిసగాయాలు దూయడానికి కూలి పూటలను బట్టిగాక అవ్యక్తిగా ఎన్నికంపల కాయ దూయబడిందో కంపకు (తూకు కంపకు) 4 శేర 5 అణాలచొప్పున యిస్తారు. సగటున రోజుకు ఒకమనిషి 6 శేర 6 గంటల పనిచేస్తే 1½ శేర 2 తూకు కంపల కాయదూస్తాడు.

కూలిపనుల్లో చిన్నపిల్లలుకూడా పాల్గొంటారు. తల్లి వెంటవచ్చిన పిల్లలకుకూడా యిదే కూలిరేట్లు యిస్తారు.

ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలి రేట్లు స్త్రీలకు 12 నుంచి 14 అణాలు, పురుషులకు 1-2-0నుంచి 1-8-0వరకు వున్నాయి.

వరి, కొన్న కోతలకు తప్ప మిగతా పనలకు ప్రస్తుతం ఇస్తున్న కూలిరేట్లుకూ ప్రభుత్వం నిర్ణయించిన కూలిరేట్లుకూ చాల వ్యత్యాసం వుందనేది స్పష్టం.

నర్మెటు గ్రామంలో జూన్ 26 తేదీన నర్మెటు బ్లాకు వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు సుమారు 60 మంది సమావేశమై పాలేర్ల జీతాలు, కూలీల కూలిరేట్లనుగూర్చి చర్చించారు. కార్యకర్తలను గ్రామాల్లోని సంఘనిర్మాణంలో సహకరించనిదే ఈ బ్లాకులో వ్యవసాయ కూలీ సంఘం నిర్మించబడటం కాని, వారికోర్కెలకోసం పోరాడి విజయం సాధించటంగాని సాధ్యంకాదని అభిప్రాయం పడ్డారు.

పాలేర్లకు, దిన కూలీలకు యిస్తున్న రేట్లు బహుస్వల్పమని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలి జీతవాలను సాధించటం చాల అవుసరమని వీటిని వ్యవసాయ కార్మికుల్లో అతిప్రస్ఫుటంగా ప్రచారం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అదే సమయంలో వ్యవసాయ కార్మికుల్లో ప్రస్తుతమున్న వైతన్యస్థాయి, నిర్మాణరాహిత్యం పంటలపరిస్థితి, రైతుల దుస్థితి వగైరాలను దృష్టిలో వుంచుకుని పరిశీలించినప్పుడు ప్రభుత్వంనిర్ణయించిన రేట్లను సాధించటం తక్షణమే సాధ్యంకాని పని. కనుక బ్లాకు మొత్తంమీద వ్యవసాయ కార్మికులను ఈ క్రింది రేటుపై పోరాటానికి ఆయత్తపరచాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

పాలేర్లకు: (1) మొదటితరగతి. సాలుకు 7బుస్తువడ్లు లేక 5 బుస్తుకొన్నల సంవత్సరానికి 2 సెలలజీతం పెట్టుబడి, భిక్షం అవ్వాలు యథావిధిగా వుండాలి. పొగాకు సెలకు పనాశేసు వస్తురూపేణా యివ్వాలి. కొంగడి చెప్పులు వస్తురూపేణాయివ్వాలి. తీరవాలింపు కున్న పక్షాలు తిరిగి వాపసుతీసుకోవాలి. నాగాలు యథావిధిగా వుండాలి.

2. రెండవతరగతి: మొదటితరగతి పాలేరుకు యివ్వబడేజీతంలో సాలు గింట మూడు వంతులు కి జీతం వుండాలి. పెట్టుబడులు వగైరా అదే దామాషాలో వుండాలి.

3. చిన్న తరగతి మొదటి తరగతి పాలేరు జీతంలో సుం (½) జీతం, అదే దామాషాప పెట్టుబడి వుండాలి. మిగతా సమస్యలు యథావిధిగా వుండాలి. జీతాలు బజారు బుడ్డితో యివ్వాలి.

దిన కూలీలకు స్త్రీలకు: నాటుకు, కలుపు తీతకు: ఉదయం పూట: 0-4-0, మధ్యాహ్నం పూటకు 0-8-0, రోజుకు 0-14-0, పురుషునికి రోజుకు 1-8-0.

వరి, కొన్న కోత కూలి: స్త్రీలకు: ఉదయంపూట 3 సోలలు పురుషునికి 4 సోలలు, మధ్యాహ్నం పూట 5 సోలలు, పురుషునికి 6 సోలలు, ఒక రోజుకు స్త్రీలకు 8 సోలలు పురుషునికి 10 సోలలు.

పైన తెలిపిన రేట్ల కొరకు ఆందోళన గావిస్తూ పోరాటాలను ఏర్పాటు చేస్తూనే స్థానికి పరిస్థితులనుబట్టి వీటిని కూడా అవుసరమైతే తగ్గించుకోవాలి. కాని అదేసమయంలో కెలిదండ, పాపురం, అమ్మాపురం గ్రామాల్లో పాలేర్లకు యిప్పుడు యివ్వబడుచున్న గరిష్ట రేట్లు మిగతా అన్ని గ్రామాల్లో సాధించవచ్చునని, ఈ మూడు గ్రామాల్లో కూడా ప్రస్తుతం యివ్వబడుచున్న వాటికన్నా ఒకటి రెండు బుస్తు ఎక్కువ సాధించుకోవాలని వీటికంటె తగ్గకూడదని, పాలేర్ల విషయమై తక్షణ లక్ష్యంగా పెట్టుకొన్నారు. పాలేర్లు యిదివరకే తెలంగాణ సంవత్సరానికి కొత్త జీతాలు కుదిరి ఒడంబడికలు కుదురు కున్నప్పటికి అవి అధిక జీతాలపెంపుదలకు అడ్డురానీయకూడదని నిర్ణయించారు.

అదేవిధంగా దినకూలీల విషయమై గూడా స్థానికి పరిస్థితులనుబట్టి పూర్వం కన్నా వీలైనమేరలో పెంచుకునే లక్ష్యంతో అవుసరమైన సర్దుబాట్లు చేసుకోవడానికి ఆయా గ్రామాల్లో వుండే కార్యకర్తలకు నిర్ణయం చేసుకునే అధికారం ఇచ్చారు.

